ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 09.09.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వరదలతో అతలాకుతలమైన పంజాబ్ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 1 600 కోట్ల రూపాయల అదనపు సహాయాన్ని ప్రకటించారు.
2. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓట్ల లెక్కింపు నూతన పార్లమెంట్ భవన సముదాయంలో ప్రారంభమైంది.
3. దేశంలో వాయు నాణ్యత ప్రమాణాలు మెరుగుపరచేందుకు నిర్వహించే వాయు పరిశుభ్రత సర్వేని వార్డ్ స్థాయి వరకు విస్తరించనున్నట్లు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ చెప్పారు.
4. నేపాల్ లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల కారణంగా ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో అక్కడి భారత జాతీయులు అప్రమత్తంగా ఉండాలని మన ప్రభుత్వం హెచ్చరిక జారీ చేసింది.

**FUR REV EVE PUNJAB-PM:**

వరదలతో  అతలాకుతలమైన పంజాబ్ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 1600 కోట్ల రూపాయల అదనపు సహాయాన్ని ప్రకటించారు. ఇప్పటికే  రాష్ట్రం వద్ద 12 వేల కోట్ల రూపాయలు ఉండగా రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, ప్రధానమంత్రి సమ్మాన్ నిధి నుంచి రెండో విడత నిధుల విడుదల గురించి కూడా ప్రధానమంత్రి ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చొప్పున, తీవ్రంగా గాయపడ్డ వారికి 50 వేల రూపాయల చొప్పున వరదలు ప్రకృతి వైపరీత్యాల సహాయం కింద ఎక్స్గ్రేషియా విడుదల చేస్తారు. ఈ వరదల వల్ల తమ సొంత వారిని కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద సమగ్ర మద్దతు అందిస్తామని కూడా ప్రధానమంత్రి చెప్పారు. వారి దీర్ఘకాలిక సంక్షేమం ప్రభుత్వం బాధ్యతని ఆయన తెలియజేశారు. పంజాబ్లో వరద ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధానమంత్రి గురుదాస్ పూర్ లో ఒక సమీక్ష సమావేశం నిర్వహించి ఉన్నతాధికారుల నుంచి నష్టం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పంజాబ్ రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన నష్టం గురించి వివరించారు. ఆ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించిన ప్రధానమంత్రి అనంతరం వరద బాధితులతోనూ, జాతీయ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాల సిబ్బందితోనూ మాట్లాడారు.

NSD

**PRADHAN-UAE VISIT:**

కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రేపటి నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో రెండు రోజుల పాటు పర్యటిస్తారు. తన పర్యటనలో మొదటి రోజున ఆయన అబూదాబీ విద్యా విజ్ఞాన శాఖ విభాగం అధ్యక్షురాలు సారా ముసలంను కలుసుకుంటారు. ఐఐటి ఢిల్లీ క్యాంపస్ ను సందర్శించి అక్కడ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ మొదటి విదేశీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. పిహెచ్డి బిటెక్ కోర్సులను కూడా ప్రారంభించి ఆయన విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటిస్తారు. అనంతరం ఆయన అబూ దాబిలో స్వామి నారాయణ్ హిందూ ఆలయాన్ని సందర్శిస్తారు. దుబాయ్ సింబయోసిస్ విశ్వవిద్యాలయం క్యాంపస్ తొలి వార్షికోత్సవంలో పాల్గొంటారు. తన పర్యటనలో రెండో రోజు మంత్రి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అహ్మదాబాద్ దుబాయ్ క్యాంపస్ ను ప్రారంభిస్తారు. అనంతరం uae లో భారత ఉన్నత విద్యా సంస్థలతో ఆయన ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. విద్యామంత్రి జరుగుతున్న ఈ రెండు రోజుల పర్యటన వల్ల భారత్, యునైటెడ్ దేశాల మధ్య విద్యారంగ సహకారం మరింత విస్తృతమవుతుందని రెండు దేశాల విద్యార్థులు యువజనుల ఆశయాలను నెరవేర్చేందుకు కొత్త భాగస్వామ్య అవకాశాల గురించి చర్చిస్తారని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు.

NSD

**REV EVE VICE PREZ – ELECTION**:

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు న్యూఢిల్లీలోని నూతన పార్లమెంట్ భవన సముదాయంలో ప్రారంభమైంది. ఈ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. ఎన్ డి ఏ అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్ , ఇండి బ్లాక్ అభ్యర్థి , సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డి ఎన్నికల్లో పోటీపడుతున్నారు. పార్లమెంట్ సభ్యులు తదుపరి భారత ఉప రాష్ట్రపతిని ఎన్నుకునేందుకు ఈరోజు ఓటు వేశారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఉదయం మొదటగా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

NSD

**GST REFORM-SERVICE SECTOR**:

ఈనెల 22వ తేదీన అమల్లోకి రానున్న జీఎస్టీ సంస్కరణల వల్ల సేవా రంగానికి ప్రధానంగా ఊతం లభించనుంది. క్షవర సేవలు యోగ సేవల పైన జిఎస్టి 18 శాత నుంచి ఐదు శాతానికి తగ్గించడంతో ఈ సేవలు మరింత చౌక ధరల్లో అందుబాటులోకి వచ్చాయి . దీనివల్ల దేశ యువత మరింత చురుగ్గా ఫిట్ గా ఉండేందుకు అవకాశాలు లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. రోజుకి 7,500 వరకు హోటల్

రూమ్ చార్జీలపై జీఎస్టి ని 12 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించడంతో ఆతిధ్య రంగానికి కూడా ఊపు లభిస్తుందని, పర్యాటకంపై సానుకూల ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. ఆతిధ్య రంగంలో పని చేసే హర్షల్ దిల్వాలే నూతన జీఎస్టి సవరణల పట్ల హర్షం ప్రకటిస్తూ ప్రయాణికులకు ఇక పైన హోటల్స్ లో బస మరింత చౌక ధరకు లభించడంతో భారత్ ఆకర్షణీయమైన పర్యాటక గమ్యంగా ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు.

NSD

బ్రేక్

**SWACHH VAYU AWARDS**:

స్వచ్ఛ వాయు సర్వేక్షన్ పురస్కారాలను కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణం మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానం చేశారు. ఇండోర్ జబల్పూర్, ఆగ్రా, సూరత్ నగరాల్లో జాతీయ పరిశుభ్రమైన వాయు కార్యక్రమం కింద వాయు నాణ్యతకు సంబంధించి అత్యుత్తమ ప్రమాణాలకు గాను పురస్కారాలు లభించగా , రామ సార్ కన్వెన్షన్ కింద ఇండోర్ , ఉదయపూర్ కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ... జాతీయ పరి శుభ్రమైన వాయు కార్యక్రమం ద్వారా మొత్తం 130 నగరాలకు గాను 13 నగరాల్లో వాయు నాణ్యతలో మెరుగైన ప్రమాణాలు సాధించామని చెప్పారు. 64 నగరాలు 20% మేరకు వాయు కాలుష్యాన్ని 2024-25 సంవత్సరంలో తగ్గించుకున్నాయని అంటూ ఆయన అభినందనలు తెలియజేశారు . 2024-25 నాటికి 40% మేరకు కాలుష్యాన్ని తగ్గించడంలో 25 నగరాలు అత్యంత ప్రదర్శన కనబరిచాయని కూడా ఆయన చెప్పారు. వార్షిక పరిశుభ్రమైన వాయు సర్వేను ఇకపైన వార్డు స్థాయి వరకు విస్తరిస్తున్నామని ఆయన చెప్పారు. ఒకేసారి వాడి పారేసే వస్తువులు కాక రీసైక్లింగ్ , రియూజ్ పై ప్రస్తుతం దృష్టి సారిస్తున్నామని, ప్రభుత్వం వలయ అర్ధ వ్యవస్థ కింద పర్యావరణంలో వ్యర్థ పదార్థాల డిస్పోసల్ కి సంబంధించి అనేక చర్యలు తీసుకుంటుందని భూపేంద్ర యాదవ్ చెప్పారు.

NSD

**NEPAL-ADVISORY**:

నేపాల్ లో ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు జరుగుతున్న నేపథ్యంలో భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరిక జారీ చేసిది. పరిస్థితి కొంత స్థిరపడేంత వరకు నేపాల్కు ప్రయాణించవద్దని కూడా భారతీయులకు హెచ్చరిక జారీ చేసింది. ప్రస్తుతం నేపాల్ లో ఉన్నవారు తమ ఆవాసా ల నుంచి

నుంచి బయటకు రారాదని , వీధుల్లో తిరగ రవద్దని, తగిన జాగ్రత్తగా ఉండాలని కూడా ప్రభుత్వం ఒక సూచికలో హెచ్చరించింది స్థానికంగా నేపాల్ అధికారులు ఖాట్మండులో భారత రాయబార కార్యాలయం ఇచ్చిన స్థానిక భద్రత మార్గదర్శక సూత్రాలను కూడా కచ్చితంగా పాటించాలని సూచించారు . ఎటువంటి సహాయం అవసరమైనప్పటికీ ఖాట్మండులో భారత రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని కూడా సూచించారు.

NSD

**AIRLINE-KATHMANDU**:

ఇదిలా ఉండగా ఎయిర్ ఇండియా ఇండిగో మొదలైన విమాన సంస్థలు ఢిల్లీకి ఖాట్మండుకి మధ్య విమాన సేవలను రద్దు చేశాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శన మధ్య ఖాట్మండులో విమానాశ్రయాన్ని మూసి వేయడంతో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఢిల్లీ - కాట్మండు ఢిల్లీ మార్గంలో నడిచే విమానాలను రద్దు చేసినట్లు ఏయిర్ ఇండియా ప్రకటించింది . పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామని ప్రయాణానికి విమాన సేవలకు సంబంధించి తాజాగా సమాచారాలు ఎప్పటికప్పుడు ఇస్తామని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలియచేసింది. ప్రస్తుతానికి తన విమాన సేవలు రద్దు చేస్తున్నట్లు ఇండిగో సంస్థ కూడా ప్రకటించింది.

NSD

**MEXICO- BUS COLLISION**:

మెక్సికోలో ఒక రైలు నిన్న డబుల్ డెక్కర్ బస్సు ను ఢీకొనడంతో కనీసం 10 మంది మరణించారు . 61 మంది గాయపడ్డారు, మెక్సికో రాష్ట్ర పౌర రక్షణ విభాగంలో అధికారి ఈ ప్రమాదానికి కారణం ఏంటో ఇంకా తెలియ రాలేదని, రైలు పట్టాల పైన కొంత దూరం రైలు ఈడ్చుకుని వెళ్లిందని బస్సుపై కప్పు ఊడిపోయిందని అధికారులు చెప్పారు.

NSD

**SL-PRIVILEGES BILL**:

శ్రీలంకలో మాజీ అధ్యక్షులకు ఇచ్చే అనేక ప్రత్యేక వసతులను రద్దు చేస్తూ శ్రీలంక సుప్రీంకోర్టు ఒక బిల్లును ఆమోదించింది. స్పీకర్ జగత్ విక్రమ రత్నే ఈ విషయాన్ని ఈరోజు పార్లమెంట్లో వెల్లడించారు దేశ అధ్యక్షుల హక్కుల రద్దు బిల్లు 1986లో ఇంతకుముందు ఇందుకు సంబంధించి ప్రవేశపెట్టిన చట్టాన్ని రద్దు చే సింది. ప్రభుత్వం ఖర్చుతో మాజీ అధ్యక్షులకు వారి మరణానంతరం భార్యలకు ఇచ్చే ఇంటి సౌకర్యం , రవాణా , సిబ్బంది మొదలైన అన్ని సౌకర్యాలను దీని కింద రద్దు చేయాలని ప్రతిపాదించారు . ఇది రాజ్యాంగ విరుద్ధం

కాదని పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశంలో అనవసరమైన అధికారిక హోదా సంబంధించిన ఖర్చులను తగ్గిస్తానని దేశాధ్యక్షుడు దిస్సనాయకే చేసిన వాగ్దాన మేరకు పార్లమెంట్లో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నారు.

NSD

**IMD WEATHER**:

పశ్చిమ బెంగాల్ లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతం సిక్కిం , ఉత్తరాఖండ్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజే సింది. వాయువ్య భారత దేశంలో క్రమంగా వర్షపాతం తక్కువవుతోందని రానున్న కొద్దిరోజుల్లో వాతావరణం పొడిగా ఉంటుందని కూడా వాతావరణ శాఖ తెలియజేసింది.

NSD

**GAURAV : HARITA EP-I 09.09.2025**
**FUR REV EVE PUNJAB-PM**

Prime Minister Narendra Modi has announced a financial assistance of 1600 crore rupees for the flood affected Punjab in addition to 12,000 crore rupees already in the state’s kitty. There will be advance release of the second instalment of SDRF and PM Kisan Samman Nidhi. He also announced an ex-gratia of 2 lakh rupees to the next of kin of the deceased and 50,000 rupees to the seriously injured in the floods and natural calamity. He said the children orphaned due to these floods will be extended comprehensive support under the PM CARES for Children scheme. This will ensure their long-term welfare. Earlier, after reaching Gurdaspur in Punjab to take stock of the ground situation of the flood ravaged state, he held a review meeting with senior officials on the extent of damage. Punjab Chief Secretary, KAP Sinha gave him a presentation on the natural calamity the border state has battled with. He conducted an aerial survey of the area as well before interacting with flood victims and NDRF and SDRF personnel.

><>**Rajesh Bali, Jalandhar, MAIL, 1802 HRS**

**GAURAV EP-I 09-09-2025**
**PRADHAN-UAE VISIT**

Union Education Minister Dharmendra Pradhan will be on a two-day visit to the United Arab Emirates, starting tomorrow. On the first day of his visit, Mr. Pradhan will meet the Chairperson of Abu Dhabi Department of Education and Knowledge, Ms. Sara Musallam and will also visit the IIT Delhi-Abu Dhabi Campus, where he will inaugurate the Atal Incubation Centre (First foreign Centre). The Minister will also launch the PhD and B.Tech programmes and will interact with the students and faculty members. Later in the day, he is scheduled to visit the BAPS Hindu Temple in Abu Dhabi and

attend the 1st Anniversary of Symbiosis University, Dubai Campus.

**PRIYA/1755 HRS**

**GAURAV : HARITA EP-I 09.09.2025**

**REV EVE VICE PREZ - ELECTION**

The counting of votes for the Vice Presidential election has begun at New Parliament Building. The voting for the election was held between 10 AM and 5 PM. The fight for the Vice Presidential election is between NDA nominee and Maharashtra Governor C P Radhakrishnan and INDIA bloc nominee and former Supreme Court Judge B Sudershan Reddy. Members of both Houses of Parliament cast their votes to elect the next Vice President of India. Prime Minister Narendra Modi, was the first among the members who cast his vote in the morning.

<><>**ANAND/DIPENDRA/ANUPAM/MAIL/1817 HRS**

**GAURAV EP-I 09.09.2025**

**GST REFORM-SERVICE SECTOR**

On this Independence Day at the ramparts of Red Fort, Prime Minister Narendra Modi announced the next generation of GST reforms by Diwali. The Prime Minister's vision of creating a more efficient and citizen-friendly economy was realised as the GST Council on 3rd September approved rates rationalisation with a focus on common man. The Council has simplified the indirect tax system into a two-tier structure of 5 per cent and 18 per cent from a four-tier structure of 5 per cent, 12 per cent, 18 per cent and 28 percent. These reforms have reduced tax rates in many sectors easing the life of citizens. Today we look at the reforms undertaken for the service sector. Our correspondent reports that the GST reforms have been carried out with a focus on the common man and will come into effect from the 22nd of this month.

**<><>ARZOO/SHIVANG/SAKLEN/1741 HRS**

**GAURAV EP-1 09.09.2025**

**SWACHH VAYU AWARDS**

Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today conferred awards to cities under the Swachh Vayu Sarvekshan Awards and Wetland Cities Recognition Ceremony 2025 in New Delhi. Indore, Jabalpur, Agra, and Surat have led the Nation in Air Quality Under the National Clean Air Programme, where Indore and Udaipur received International Recognition Under the Ramsar Convention.

Speaking on the occasion, the minister expressed the progress made through the National Clean Air Programme in showing improvement of air quality in PM10 levels in 103 cities out of 130 cities. He congratulated the 64 cities that have shown 20 per cent reductions in PM10 levels in 2024-25 compared to the levels of 2017-18. Mr Yadav also commended the 25 cities that have achieved the 40 per cent reduction mark by 2024-25 itself.

**S/B- BHUPENDER YADAV**
**https://x.com/byadavbjp/status/1965333043306021126**
The Minister said that the Annual Clean Air Survey will now expand to the ward level for a deeper impact. He informed that emphasis is now being given to recycling and reuse instead of the take-make-dispose approach. Mr Yadav added that the government has taken more initiatives under the Circular Economy for controlling the waste disposal in the environment.
**<><>AMAN/1726**

**GAURAV EP-1 09.09.2025**
**NEPAL-ADVISORY**

Government has advised Indian citizens to defer travel in Nepal until the situation stabilises. In an advisory, the government has advised Indian citizens presently in Nepal to shelter in their current places of residence, avoid going out onto the streets and exercise all due caution. It also advised to follow local safety advisories from Nepal authorities as well as the Embassy of India in Kathmandu. In case of any assistance required, the government has also issued helpline numbers +977 - 980 860 2881 and +977 - 981 032 6134 of the Embassy of India in Kathmandu.
**<><>AMAN/1653**

**GAURAV EP-I 09.09.2025**
**AIRLINE-KATHMANDU**

Airlines including Air India and IndiGo have cancelled their flights between Delhi and Kathmandu in view of the closure of the city's airport amid anti-government protests. In a statement, Air India said that in view of the current situation, the flights operating on the Delhi-Kathmandu-Delhi route have been cancelled for today. The airline added that it is closely monitoring the situation and will share further updates. IndiGo also announced that all flights to and from Kathmandu stand suspended as of now. The airline advised affected passengers to either reschedule their travel or claim a refund by visiting its official website. It further asked the customers to keep checking its official channels for the latest advisories and updates.
**<><>PRIYA/PALLAVI/1614 HRS**

**GAURAV EP-II 09.09.2025**
**MEXICO- BUS COLLISION**

In Mexico, at least 10 people were killed and over 61 were injured when a train collided with a double-decker passenger bus yesterday. According to an official at the Civil Protection of the State of Mexico, the cause of the collision is not yet known. The state authorities added, the roof of the bus was torn off as it was carried by the train down the tracks. The crash happened on a highway in the Atlacomulco municipality.

**ANKIT/VIKAS/REUTERS/1637 HRS**

**GAUDRAV: HARITA EP-II 09.09.2025**

**SL-PRIVILEGES BILL**

Sri Lanka's Supreme Court has cleared a bill that seeks to abolish special privileges enjoyed by former presidents. Speaker Jagath Wickramaratne announced this in the Parliament today. The legislation, titled the Presidents' Entitlements (Repeal) Bill, repeals the 1986 Act under which ex-presidents and their widows received state-funded housing, transport, staff and secretarial allowances. The Court ruled that the bill does not conflict with the Constitution, dismissing petitions which argued that it curtailed vested rights and required both a two-thirds majority in Parliament and a referendum. The judgment paves way for Parliament to pass the bill, a key pledge of President Anura Kumara Dissanayake's government aimed at cutting excessive state spending. While these privileges will end, former presidents will retain their pensions, which remain protected under the Constitution.

**Dr. Ahmed Muyeen Farooqi/Colombo/MAIL/1718HRS.**

**RAJADURAI DP-I 09.09.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Sub Himalayan West Bengal, Sikkim and Uttarakhand today. The IMD said, the rainfall over Northwest India is gradually reducing and dry weather is expected in the next few days. Talking exclusively to Akashvani News, senior IMD scientist RK Jenamani said that heavy rainfall is expected over Northwest India from the 11th of this month.

**<><>SHIVANG/BHANU/1330**